వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
సోమవారం 25 డిసెంబర్ 2023

## తండ్రికి తనయుడి నివాళి



వేంపల్లె, డిసెంబర్ 24, ప్రభాతవార్త :

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదివారం ఇడుపులపాయలోని వైఎస్ఆర్ ఘాట్ వద్దకు చేరుకుని వైఎస్ఆర్ సమాధికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్ఆర్ విగ్రహం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి ప్రార్థనలు చేశారు. సీఎం వెంట జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆదిమూలపు సురేష్, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, జిల్లా కలెక్టరు వి.విజయ్‌రామరాజు, జడ్పీ ఛైర్మన్ ఆకెపాటి అమర్‌నాథ్‌రెడ్డి, ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, కడప మేయర్ సురేష్‌బాబు, జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్, హైయర్ ఎడ్యుకేషన్ ఏపీ స్టేట్ కౌన్సిల్ ఛైర్మన్ హేమచంద్రారెడ్డి, పరిశ్రమల శాఖ ముఖ్య సలహాదారుడు రాజోలి వీరారెడ్డి ఉన్నారు. అనంతరం ఇడుపులపాయలో ఏర్పాటు చేసిన పులివెందుల మండల ప్రజాప్రతినిధుల సమా వేశంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం అక్కడి చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ ప్రార్థనల్లో సీఎం పాల్గొని ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో వైఎస్ విజయమ్మ, వైఎస్ భారతిరెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, మంత్రి ఆదిమూలపు సురేష్, దుగ్గాయపల్లె మల్లికార్జునరెడ్డి, ఆకే పాటి అమర్‌నాథ్‌రెడ్డి, మేయర్ సురేష్‌బాబు పాల్గొన్నారు.



నందలూరు మండలం టంగుటూరులో జరిగిన ఉరుసులో పాల్గొన్న జనసేన నేత శ్రీనివాసరాజు

# రోడ్లన్నీ గుంతల మయం

## ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణం...స్పందించని అధికారులు





రాజంపేట,డిసెంబర్ 23,ప్రభాత వార్త:

ప్రధాన రహదారుల ప్రయాణాలు అడుగుఅడుగునా నరకయాతన చూస్తున్నాయి. ఎక్కడపడితే అక్కడ రోడ్లపై మోకాలిలోతు గుంతలున్నాయి. ఇక్కడ వాహనాలు వెళ్లాలంటే ఘోరమైన ప్రమాదాలను దాటి వెళ్లాల్సిందే. గుంతలు తప్పించేందుకు వాహనాలను తిప్పితే ఎదురు నుంచి వచ్చే వాహనాలను ఢీకొని ప్రమా దాలు జరిగి ప్రాణాలు పోవాల్సిందే. అలాగని గుంతల్లో దింపితే టైర్లు పగిలి పంచర్లు కావాల్సిందే.ముందే ప్రధాన రహదారిపై ప్రయాణాలు నల్లేరుపై నడకలా ఈ గుంతలతో సాగుతుంది. దీనికి తోడు గుంతల్లో దిగి పంచర్ అయితే ఇక ప్రయాణికుల పరిస్థితి ఆలస్యమే కాదు అవస్థలు కూడా అంతా ఇంతా కాదు. తేలిక పాటి వర్షాలకే తారురోడ్ల పరిస్థితి ధైనియంగా తయారవుతుంది.కడప చెన్నై ప్రధాన రహదారి ఆస్ట్రేలియా టెక్నాలజీతో అందంగా ఎండమావులు కనిపించేలా నిర్మించారు అయితే దాని పట్ల సంబంధిత శాఖ అధికారులు సక్రమంగా మెయింటెనెన్స్ పర్యవేక్షణ లేకపోవడంతో ఆస్ట్రేలియా టెక్నాలజీతో అందంగా నిర్మించిన హైవే రోడ్డు అతుకుల గుంతలతో అబాసు పాలయింది. ఈ రోడ్డు ఒకసారి పగిలితే తిరిగి అంత అందంగా అతుక్కోవడం అనేది పగిలిన అద్దంలానే ఉంటుంది.అయితే ఈ రోడ్డుపై వెళ్లాల్సిన చట్టబద్ధమైన వాహనాల కంటే చట్ట వ్యతిరేకంగా అధిక లోడ్లతో ప్రయాణం చేసే వాహనాలు అధికంగా వెళ్లడంతోనే ఈ రోడ్ల పరిస్థితి. దుస్థితి ఇలా తయారైందని చెప్పవచ్చు. సంబంధిత శాఖల అధికారుల లోపాలే నేడు వేల కోట్లతో నిర్మించిన హైవే రోడ్డు అద్వానంగా తయారు కాక తప్పలేదు. ఇదంతా సంబంధిత శాఖల అధికారుల పర్యవేక్షణ లోపం ఉండటంతోనే వేలకోట్లు బూడిదలో పోసిన పన్నీరులా పోయినట్లుయినది. పదేళ్ల నుంచి ఈ హైవే రోడ్డుపై ప్రయాణాలు చేయాలంటే వాహనాలకే కాదు ప్రయాణికులకు కూడా తలప్రాణం తోకకు వచ్చేంత ఘోరాన్ని, భారాన్ని అనుభవించక తప్పలేదు. వరద లకు కొట్టుకు పోయిన. భారీ వాహనాల వల్ల ఏర్పడిన గుంతలను పూడ్చేందుకు తాత్కాలిక మరమ్మత్తుల పేరుతో కోట్లాది రూపాయల నిధులు కేటాయించి కొన్నాళ్లయినా ఉపయోగానికి నోచుకోని, మరమ్మత్తులు చేపట్టడంలో కూడా రహదారుల అధికారులు పాల్పడుతున్న వైనం రహదారుల నాణ్యతకు తిలోదకాలుగా కనబడుతున్నాయి. ఏటా కోట్లాది రూపాయలు మరమ్మత్తుల పేరుతో రోడ్లపై కోట్లు కుమ్మరించడం తప్ప శాశ్వత మరమ్మతుల పనులు చేపట్టి ప్రజాధనాన్ని దుర్వినియోగం కాకుండా చూసేందుకు అధికారుల అవినీతి పాత్ర ఎంత మాత్రం అన్నది ఈ రోడ్డుపై కనిపిస్తున్న గుంతలే నిదర్శనం.

# నేడు బిజివేముల వీరారెడ్డి 23వ వర్ధంతి



బద్వేలు, డిసెంబరు 24 ప్రభాతవార్త

సోమవారం నిర్వహించే మాజీ మంత్రి వర్యులు బిజివేముల వీరారెడ్డి 23వ వర్ధంతిని జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, ఆమె కుమారుడు యువనేత రితేష్ కుమార్‌రెడ్డి జయ ప్రదం చేయా లని కోరారు. బద్వేలు పట్టణంలో ఎన్నో విద్యాసంస్థలు నెల కొల్పి తన పేరును చిరస్మరణీయం చేసుకున్న విద్యా ప్రదాత, నియోజకవర్గ రైతాం గానికి వర ప్రసాదిని అయిన తెలుగుగంగ ప్రాజెక్టుకోసం అవిరళ కృషిచేసిన అపర భగీరథుడు బిజివేముల వీరారెడ్డి సర్పంచ్ స్థాయి నుంచి కేబినెట్ మంత్రి వరకు వివిధ హోదాల్లో పని చేసిన ఆయన 2000, డిసెంబర్ 25న మృతి చెందారు. ఈ సందర్భంగా 23వవర్ధంతి సోమవారం జరుగుతున్న నేప థ్యంలో నియోజకవర్గంలోని తెలుగుదేశం నాయ కులు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని నివాళులర్పించాలని మాజీ ఎమ్మెల్యే, యువనేత రితేష్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

**నేడు వివిధ కార్యక్రమాలు**

ఉదయం కళాశాల ఆవరణలో 10 గంటలకు డి గ్రీ కళాశాల ప్రాంగణలో జానపద, సంగీత విభావరి, 11 గంటలకు వీరారెడ్డి కళాశాలలో అన్నదానం, మధ్యాహ్నం 12 గంటలకు వర్ధంతి సభ, ఒంటిగంటకు రితేష్‌రెడ్డి 19వ రోజు పాద యాత్ర ప్రారంభించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయ కులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

### రాజంపేటకు భవిష్యత్తులో

# శిల్పారామం, స్టేడియం

జాతీయ రహదారి పక్కనే 14 ఎకరాలు కేటాయింపు
సిఎంఒ ఆదేశాలతో కలెక్టర్ ఉత్తర్వులు 2లో








### లోపలి పేజీల్లో


జిల్లా స్థాయి అథ్లెటిక్ పోటీలు విజయవంతం 2లో

కొవ్వొత్తులతో అంగన్‌వాడీల నిరసన 2లో

మరుగున పడుతున్న ప్రాచీన కళలు 2లో


### ప్రజా సంక్షేమం కోసం శ్రమిస్తున్న

# ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు

## ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి





పులివెందుల/ వేంపల్లి డిసెంబర్ 24, ప్రభాతవార్త

పులివెందుల నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు కోసం.. అలుపెరగకుండా శ్రమిస్తున్న పులివెందుల మండల ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులకు, ప్రభుత్వ ఆశయాల ఆచరణకు సంపూర్ణ సహకారం, మద్దతునిస్తున్న ప్రజలకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. మూడు రోజుల జిల్లా పర్యటనలో భాగంగా.. రెండవ రోజు ఆదివారం ఉదయం వైఎస్ఆర్ ఘాట్ వద్ద క్రిస్మస్ ప్రత్యేక ప్రార్థనలు ముగించుకుని ఇడుపులపాయ ఎస్టేట్ లోనే ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి పులివెందుల రూరల్ మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులతో కలిసి.. పాడా అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో ముందుగా.. సొంత నియోజకవర్గ ప్రజలపై ఉన్న మమకారం, స్థానిక బంధువులు, స్నేహితులు, సన్నిహితులను పేరుపేరునా ఆప్యాయంగా పలకరించారు. "కలిసి చాలా రోజులైంది.. ఒకసారి కలిసినట్లుంటుంది, మన కష్ట సుఖాలు పంచుకోవచ్చు" అనే ఉద్దేశ్యంతో ఈ సమావేశం ఏర్పాటు చేయడమైనదని ప్రస్తావిస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం ఒక పాలసీ, ప్రణాళికా ప్రకారం అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళుతోందన్నారు. అందుకు అన్ని వర్గాల ప్రజలు సమ్మతి, సహకారం ఎంతో అవసరం అన్నారు. గ్రామ లోగిళ్ళలోనే.. గ్రామ సచివాలయాల ద్వారా.. ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలను సంతృప్తికరంగా ప్రజలకు అందించేందుకు నిరంతరం పాటు పడుతున్నామన్నారు. వ్యవస్థ సక్రమంగా నడవాలంటే.. ఎక్కడా వివక్షకు తవివ్వ కూడదనేదే మన ప్రభుత్వ సిద్ధాంతం అన్నారు. పరిపాలన పారదర్శకంగా సాగిన పుడే.. ప్రజా వ్యవస్థ పటిష్టంగా సాగుతుందనే నిజాన్ని.. ఈ నాలుగున్నర సంవత్స రాల్లో రాష్ట్ర ప్రజలే గుర్తించారన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజల అవసరాలను తీర్చే పథకాలతో.. ప్రభుత్వంపై వారి నమ్మకాన్ని రెట్టింపు చేసేలా.. సంతృప్తి స్థాయిలో సుపరిపాలన కొనసాగిస్తామన్నారు. నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా.. అవినీతికి, ఆశ్రిత పక్షపాతానికి ఎలాంటి తావులేకుండా.. కుల, మత, వర్గ, ప్రాంతాలకు అతీతంగా అత్యంత పారదర్శకంగా అలుపెరుగకుండా శ్రమిస్తున్న వైసిపి నాయకు లకు, అధికారులకు అభినందనలు తెలియజేశారు. అంతకుముందు కలెక్టర్ వి.విజయ్ రామరాజు.. పాడా అభివృద్ధి పనుల పురోగతిపై.. ముఖ్యమంత్రికి క్లుప్తం గా వివరించారు. పులివెందుల రూరల్ మండలం గురించి మాట్లాడుతూ.. పులివెం దుల రూరల్ మండలంలో పిబిసి, సీబీఆర్ మైనర్, మైక్రో ఇరిగేషన్ ఆయకట్టు పరిధిలో దాదాపు 14 వేల ఎకరాలు పైగా వ్యవసాయ, ఉద్యాన పంటలు సాగులోకి తీసుకురావడం జరుగుతోందన్నారు. అనంతరం పాడా ఓఎస్డీ అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. పులివెందుల రూరల్ మండలం పరిధిలో పాడా, ఇతర శాఖల సమన్వయంతో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై.. పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా క్షుణ్ణంగా వివరించారు. ఇప్పటివరకు పాడా అభివృద్ధి క్రింద రూ.44.40 కోట్ల మేర మంజూరు చేసి వివిధ అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిం దని.. ఇప్పటి వరకు రూ.31.08 కోట్లు వెచ్చించి పలు పనులు పూర్తి చేయడం జరిగిందని.. ఇంకొన్ని పనులు పురోగతిలో ఉన్నా యన్నారు. మైక్రో ఇరిగేషన్, ఆర్ అండ్ బి, బిటి, విద్యుత్ శాఖ, ఉపాధిహామీ, నాడు-నేడు వివిధ ప్రభుత్వ శాఖల సహకారంతో రూ.135.49 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించి రూ.58.85 కోట్లు ఖర్చు చేయడం జరిగిందని, మిగతా పనులు వేగవంతంగా పురో గతిలో ఉన్నాయని ముఖ్యమంత్రికి వివరించారు. సీబీఆర్ - ఎర్రబెల్లి నూతన పైప్ లైన్ పరిధిలోని.. మోతున్నూతన పల్లెలో స్టోరేజీ పాయింట్ ఏర్పాటు చేస్తే.. వేలాది ఎకరాలకు సాగు నీరు అందే అవకాశం ఉంటుందని స్థానిక ప్రజలు కోరారు. మోతు న్నూతన పల్లెలోని గనేశరస్వామి ఆలయంను మీరు ఎంతో అభివృద్ధి చేశారని.. చుట్టూ కొండ ప్రాంతంలో పర్యాటక ప్రాంతంగా ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేయలని కోరారు. ఎర్రబల్లె చెరువు నుండి పంపింగ్ ద్వారా చిన్న గుంతలకు నీటి సరఫరా చేస్తే.. వ్యవసాయ అవసరాలు తీరు తాయని మరి కొందరు గ్రామస్తులు విన్న వించారు. తాంజ్ ముస్లిం మతాన్ని ఆచరిస్తున్నందున సర్టిఫికెట్ల జారీలో నుర్భాష లను ముస్లింలుగా గుర్తించాలని కోరారు. పలువురు మండల నాయకులు మాట్లాడుతూ.. మీరు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి.. పులివెందుల మండలం పచ్చదనంతో కలకళలాడుతోందన్నారు. ముఖ్యమంత్రి స్పందిస్తూ.. రిజర్వాయర్ల పరిసర ప్రాంత గ్రామాల్లో.. గ్రామస్థులకు, రైతులకు ఏవైనా సమస్యలను పూర్తి వివరాలతో అందజేస్తే సంబం దిత అధికారులు త్వరితగతిన చర్యలు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి తెలియజేస్తూ.. అందరికీ క్రిస్మస్, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి సమీక్ష సమావేశాన్ని ముగించారు. సమావేశంలో జిల్లా ఇంచార్జి మంత్రి ఆది మూలపు సురేష్, కడప ఎంపి అవినాష్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు ధనుం జయ రెడ్డి, ఓఎస్డీ కృష్ణ మోహన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు, జేసీ గణేష్ కుమార్, పాడా ఓఎస్డీ అనిల్ కుమార్ రెడ్డి, ఆర్డీవో వెంకటేశ్వర్లు, ఫుడ్ ప్రాసెసింగ్ సలహా కమిటీ మెంబర్ బలరామిరెడ్డి, మండలాధ్యక్షులు, ఎంపిటిసిలు ఖాదరబాధర వరలక్ష్మి, కొమ్మా వరలక్ష్మి, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ సర్వోత్తం రెడ్డి, పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.







# జగన్ చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

## వైసీపీ కార్యకర్తలు, నాయకుల సమావేశంలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి





రాయచోటి రూరల్, డిసెంబరు 24, ప్రభాతవార్త:

వైఎస్ఆర్‌సీపీ రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే శ్రీకాంత ఒడ్డి నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా సీఎం పనిచేస్తున్నారన్నారు. ఆదివారం రాయచోటి పట్టణంలోని దశరథ రామిరెడ్డి కళ్యాణమండపంలో జరిగిన సంబేపల్లె మండల వైసీపీ కార్యకర్తలు, నాయకుల సమావేశంలో ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలిసి శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ అధ్యక్ష తన జరిగిన సమావేశంలో శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ మహానేత వైఎస్ఆర్ మరణించిన సమయంలో వైఎస్.జగన్‌కు అందరూ తోడుగా నిలబడ్డారన్నారు. ఎంతో కాలం నుంచి తమ కుటుంబాన్ని నియోజకవర్గ ప్రజలు ఆదరిస్తున్నారని వారి మేలు మరువలేమని ఎన్నో ఒడిదుడుకులు ఎదురైనా ప్రజలకు తోడుగా నిలుస్తున్నామన్నారు. నియోజకవర్గంలో ప్రతి చెరువును కృష్ణా జలాలతో నింపాలన్నదే తన కల అని తెలిపారు.

**జగన్ పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమం, లబ్ధి..**

అర్హతే ఆధారంగా ప్రతి గడపకు సంక్షేమ పథకాలను సీఎం జగన్ అందించారన్నారు. రెండేళ్ల కరోనాతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదురైనా జగన్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని నిలుపుదల చేయకుండా చెప్పిన సమయానికి ముందుగానే సీఎం జగన్ అందించడం ఒక చరిత్ర అన్నారు. చరిత్రలో గుర్తుండిపోయేలా పట్టణంలో శాశ్వత అభివృద్ధి పనులకు భూ కేటాయిం పులు చేపట్టడం జరిగిందన్నారు. జనవరి 1వ తేదీ నుంచి వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు రూ.3వేలు పింఛను ఇవ్వడం జరుగుతుం దన్నారు. రూ.12 కోట్లను ఒక నెలకు రాయచోటి ఎనియోజకవర్గంలోనే పెన్షన్ల కోసం ప్రభుత్వం వ్యయం చేస్తోందన్నారు. పేదల సొంతింటి కలను నిజం చేసిన సీఎం జగన్‌ను కొనియాడారు. ఈ నెల 28న రాయచోటిలో జగనన్న బీసీ సాధికార బస్ యాత్రను జయప్రదం చేయాలని సంబేపల్లె మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాయ చోటి కావడం ఒక వరమని శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఉదయ్‌కుమార్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ వెంకటరామిరెడ్డి, దుద్యాల బసిరెడ్డి, వీవీ ప్రతాప్‌రెడ్డి, అన్నారెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు వాసుదేవరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ నాగరంజాన్ వలీ, సర్పంచులు అంచల రామచంద్ర, నాగరాజు యాదవ్, అమర్‌నాథ్‌రెడ్డి, దండు నాగభూషణ్ రెడ్డి, వెంకట రమణ నాయక్, పాల వెంకట రమణ నాయుడు, యువరాజు నాయుడు, నూర్, ఎంపీటీసీలు భద్రయ్య, కాకులపల్లె రమణారెడ్డి, రామరాజు, రఘు, మీసాల ఆంజనేయులు, నాయకులు వసంతు, శ్రీనివాసులురెడ్డి, ఎస్టీ నాయకుడు గుండా సురేంద్ర, జె.సి. ఎస్.కోకన్వీనర్ అమర్‌నాథ్‌రెడ్డి, ఎర్రపురెడ్డి బ్రహ్మా నందరెడ్డి, లక్ష్మీకర్‌రెడ్డి, వాయల్పాటి ఆనంద రెడ్డి, కిశోర్‌రెడ్డి, గొల్లపల్లె సుబ్బారెడ్డి, శివారెడ్డి, మాజీ ఎంపీటీసీ శివయ్య, మాజజీ డీసీఎంఎస్ డైరెక్టర్ బుల్లి వెంకట రమణ, వేణుగోపాల్‌రెడ్డి, ఇరగంరెడ్డి, జేసీబీ ప్రతాప్‌రెడ్డి, లయన్ అశోక్‌రెడ్డి, మాజజీ ఎంపీటీసీ జయరాం, మహేశ్వర, తిరుపాల్ నాయక్, మహేంద్రనాయక్, శ్రీను నాయక్, చిట్టి శివారెడ్డి, మాజీ సర్పం చ్ బయన్న, తిక్కం ఆనందరెడ్డి, మాజీ వైస్ఎంపీపీ వలీ, డీలర్లు ఆదినారాయణ, పి.సుధీర్‌రాజు, పురుషోత్తంరెడ్డి, ఎస్సీ నాయకులు శేఖర్ పాల్గొన్నారు.

## కొవ్వొత్తులతో అంగన్వాడీల నిరసన

ఖాజీపేట డిసెంబర్ 24 ప్రభాతవార్త



అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోతే ప్రభుత్వం దిగివచ్చేంత వరకు సమ్మె కొనసాగిస్తామని అంగన్వాడీ కార్య కర్త లు అన్నారు. ఆదివారం నాడు సాయంత్రం ఖాజీపేట బస్టాండ్ కూడలి నందు గాంధీ బొమ్మ దగ్గర వినూత్న పద్ధతిలో క్యాండిల్ పట్టుకొని నిరసన ర్యాలీ చేశారు.13 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వంలో చలనం లేదని జగన్మోహన్ రెడ్డి వ్యవహారం ఏరు దాటిన తర్వాత బోడి మల్లన్న అన్నట్లుగా ఉందని ఎన్నికలకు ముందు అంగ న్వాడీలకు హామీ ఇచ్చి ఇప్పుడు మాత్రం మొహం చాటడం ఎంతవరకు న్యాయ మన్నారు. వచ్చే ఎన్నికల్లో అంగన్వాడీల సత్తా ఏంటో ఈ ప్రభుత్వానికి తెలియ జేస్తామని వారు అన్నారు.కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ అమలు చేయాలని మినీ అంగన్వాడీ కేంద్రాలను మెయిన్ అంగన్వాడీ కేంద్రాలుగా మార్చాలని అంగన్వాడీ కేంద్రాలలోను కనీస సౌకర్యాలు కల్పించాలని నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో ఎపి ప్రగతి శీల అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు జె.గంగా వతి అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు పాల్గొన్నారు.

## కొవ్వొత్తులతో అంగన్వాడీ మహిళల నిరసన

మైదుకూరు డిసెంబరు 24, ప్రభాతవార్త



అంగన్వాడీల 13వ రోజు సమ్మెలో భాగంగా ఆదివారం పాత ఎమ్మార్వో ఆఫీసు ఆవరణంలోగల అంబేద్కర్ విగ్రహం దగ్గర ఆంగ న్వాడీ కార్యకర్తలు, ఆయాలు కొవ్వొ త్తు లతో మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు శివరాం, సిపియం నాయకులు శివకుమార్ సంఘీబావం తెలిపారు. అనంతరం శివరాం మాట్లాడుతూ ఎన్నికల ముందు అంగన్వాడీలకు లేని పోని హామీలు గుప్పించి నేడు విస్మరించడం సరికాదన్నారు. అంగన్వాడీల న్యాయ మైన డిమాండ్లు నేరవేరేవరకు వారికి సిపిఐ అండగా ఉంటుందని భరోసా కల్పిం చారు. ఎఐటియుసి నాయకులు శ్రీరాములు, పీరయ్య పాల్గొన్నారు.

## వెల్లాలలో వైభవంగా హనుమద్వ్రత మహోత్సవం

రాజుపాళెం,డిశంబరు24,ప్రభాతవార్త



మండల పరిధిలోని వెల్లాల పుణ్యక్షేత్రంలో ఆదివారం హను మద్వ్రత మహోత్స వం వైభవంగా జరిగినది. శ్రీసంజీవరాయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి పుణ్య క్షేత్రంలోని మాడవీధుల్లో ఒంటె వాహనం పైన శ్రీసంజీవరాయ స్వామి గ్రామోత్స వం నిర్వహించారు. ఈ ఉత్స వం ఇఓ బి.వి.నర సయ్య, మాజీ దేవాలయ చేర్మేన్ కానాల విజయ లక్ష్మీ, వైసిపి నాయకులు బలరామిరెడ్డి ఆద్వర్యంలో భక్తజన సందోహంతో వైభవంగా నిర్వహించారు.క్షేత్రంలోని ముఖ ద్వారం వద్ద ఓభక్తుడు విరాళంతో నూతనంగా నిర్మంచిన శ్రీఆంజనేయస్వామి భారీ విగ్రహంను వేదపండితులు శాస్త్రో క్తంగా ప్రారంభించారు. దీంతో పుణ్యక్షేత్రంనకు నూతనశోభ సంతరించుకున్నది. కార్యక్రమంలో పగిడేల సర్పంచ్ రాధా, సీనియర్ అసిస్టంట్ రామ్మో హన్, శివ రామరెడ్డి, వెంకటసుబ్బారెడ్డి పాల్గొనారు.

## వెల్లాలలో రాష్ట్ర స్థాయి తాళభజన పోటీలు ప్రారంభం

రాజుపాళెం,డిశంబరు24,ప్రభాతవార్త

మండల పరిదిలోని వెల్లాల పుణ్యక్షేత్రంలో ఆదివారంరాత్రి నుండి హను మద్వ్రత మహోత్స వంను పురష్కరించుకొని రాష్ట్రస్థాయి తాళభజన పోటీలు గొప్పగా ప్రారంభంమైనవి.ఈపోటీలు నిర్వహించటం ఇది రెండవసారి గత ఏడాది నుండి ప్రారంభమై సాంప్రదాయంగా శ్రీహనుమద్వ్రత మహోత్స వం సందర్బంగా ఇప్పుడు వైసిపి నాయకులు కానాల బలరామిరెడి, ఆలయ కమిటి మాజీ చేర్మేన్ విజయలక్ష్మీ ఆద్వర్యంలో పోటీలు నిర్వహించుతున్నారు. రెండు తెలుగు రాష్ట్రా లకు చెందిన భజన బృందాలు ఈపోటీలలో పాల్గొన్నాయి. మొదటి బహుమతి రూ.40వేలు,రెండవ బహుమతి రూ.30వేలు,మూడవ బహుమతి రూ.20వేలు చొప్పన 15 బహుమతులు పోటీలలో గెలుపొందిన భజన బృందాలకు ఇవ్వ నున్నారు. కార్యక్రమంలో ఇఓ నరసయ్య, రాధా, దామోధర్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఏసుప్రభువు ప్రవచనాలు మానవ జీవితానికి మార్గదర్శకాలు

### ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి

ప్రొద్దుటూరు డిసెంబర్ 24, ప్రభాతవార్త



లోక రక్షకుడు ఏసుప్రభువు ప్రవచనాలే మానవుల జీవితానికి మార్గదర్శ కాలని ఎమ్మెల్యే రాచ మల్లు శివప్రసాద్‌రెడ్డి పేర్కొ న్నారు. ఆదివారం సాయంత్రం స్థానిక ఒకటవ వార్డు ఎస్సీ కాలనీలో వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పోరెడ్డి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో క్రిస్మస్ పండుగ సంధర్భంగా ఏర్పాటుచేసిన చీరల పంపిణి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడుతూ చదివితేనే క్రిస్టియన్ కాదని లోకరక్షకుడు అపర కరుణామయుడు ఏసుప్రభువు ప్రవచనాలను ఆచరించినప్పుడే నిజమైన క్రిస్టియన్ అవుతారని తెలిపారు. క్రిస్మస్ సంధర్భంగా ప్రొద్దుటూరు నియోజికవర్గ ప్రజలు సుఖసంతో షాలతో ఆయురా రోగ్య ఐశ్వర్యాలతో జీవనం గడపాలని ఆకాంక్షించారు. పోరెడ్డి నరసింహారెడ్డి మాట్లాడుతూ పోరెడ్డి సుజాత ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో ఒకటవ వార్డులో ఈ సంవత్స రం క్రిస్మస్ కానుకగా చీరలు పంపిణి చేస్తున్నట్లు తెలిపారు. రంజాన్ సంధర్భంగా ముస్లిం మహిళలకు, సంక్రాంతి పండుగ పర్వదినాన హిందువులకు కానుకలు అందజేస్తు న్నట్లు పేర్కొన్నారు. అనంతరం చీరలు పంపిని చేశారు. కార్యక్రమంలో రాయల సీమ పోలీస్ కంప్లైంట్ అధారిటి సభ్యు లు కాకర్ల నాగశేశా రెడ్డి, మాజీ కౌన్సిలర్ సౌరి సుభాష్‌రెడ్డి, శ్రీవెంక టేశ్వర స్వామి దేవాలయ చైర్మెన్ గోన ప్రభాకర్‌రెడ్డి, ప్రొద్దుటూరు మండల వైసీపీ కన్వీనర్ మార్తల ఓబుల్‌రెడ్డి, కౌన్సిలర్లు షేక్ కమాల్ బాష, కోఆప్షన్ సభ్యులు మల్లికార్జున యాదవ్ పాల్గొన్నారు.

## ఉక్కు ఫ్యాక్టరి నిర్మాణం పనులు తక్షణం చేపట్టాలి

### టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి మునిశేఖర్ రెడ్డి

చాపాడు, డిసెంబర్ 24, ప్రభాతవార్త



కడప జిల్లాలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణానికి తక్షణమే పనులు చేపట్టాలని ముఖ్యమంత్రికి తెలుగు దేశం పార్టీ కడప పార్లమెంటరి నియో జికవర్గ అధికార ప్రతినిధి పి.మునిశేఖర్‌రెడ్డి లేఖ ద్వారా కోరినట్లు తెలిపారు. జమ్మలమడుగు మండలం సున్న పురాళ్ల పల్లె వద్ద 2019 ఫిబ్రవరి 15న ఉక్కు కర్మాగారం నిర్మాణం కోసం ముఖ్యమంత్రి భూమి పూజ చేయడం జరిగిందని గుర్తు చేశారు. 25వేలు ఉద్యోగాలు కల్పిస్తామని 4సంవత్స రాలు అయినప్పటికి ఈ ఏడాది ఫిబ్రవరి 15న జేఎస్‌డబ్ల్యూ ప్రతినిధు లతో కలిసి మరోసారి ఉక్కు ఫ్యాక్టరీ భూమి పూజ చేశారని గుర్తు చేశారు. తొమ్మి ది నెలలు గడిచిన ఇంతవరకు పిడికెడు మట్టి కూడ ఎత్తలేదన్నారు. 2019 ఎన్ని కలలో ప్రజలు జిల్లా వాసి ముఖ్యమంత్రి అయిన స్టీల్‌ప్లాంట్ కానీ, ప్రాజెక్ట లు కానీ, రోడ్ల నిర్మాణం, పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడతారని నమ్మిన ప్రజలు 10అసెంబ్లీ స్థానాలతో పాటు రెండు పార్లమెంట్ స్థానాలను భారీ మెజార్టీ తో గెలిపించి నందుకు జిల్లా ప్రజలకు చేసిన ద్రోహం ఇదేనా అన్నారు. రానున్న ఎన్ని కలలో టిడిపి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేస్తామని తెలియ జేశారు.

## బాబు ష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీలో మౌనికా రెడ్డి

ప్రొద్దుటూరు డిసెంబర్ 24, ప్రభాతవార్త:



ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలోని 5వ వార్డులో ఆది వారం నిర్వ హించిన బాబుష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం లో ప్రొద్దుటూరు టిడిపి ఇంచార్జ్ జివి ప్రవీణ్‌కుమార్ రెడ్డి సతీమణి మౌనికారెడ్డి, సోదరి హరితా రెడ్డి పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ప్రతి ఇంటికి వెల్లి తెలుగుదేశం పార్టీ ప్రకటిం చిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణి చేశారు. ఈ కార్య క్రమంలో ప్రసాద్‌రెడ్డి, 5వ వార్డ్ ఇంచార్జ నాగేష్‌రెడ్డి, శ్రీకాంత్, చంద్ర, సాన భాస్కర్‌రెడ్డి, మార్తల ప్రతాప్, వెంకటసుబ్బారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, రమణ, ముది రెడ్డి రామ్మోహన్‌రెడ్డి, కోట శ్రీదేవి, గగ్గుటూరి గౌస్‌మొహీద్దీన్, ఉమర్, పట్నం మాబాష(చిచ్చు),నాగసుబ్బారెడ్డి, ఓబులేసు, శివ, టిడీపీ నాయకులు కార్యకర్తలు నందమూరి అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

ప్రొద్దుటూరు డిసెంబర్ 24, ప్రభాతవార్త



రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం టిడిపి జాతీయ అధ్య క్షులు నారా చంద్ర బాబు నాయుడు తోనే సాధ్యమని టిడిపి ఇంచార్జ్ జీవి ప్రవీణ్ కుమార్‌రెడ్డి పేర్కొ న్నారు. ఆదివారం సాయంత్రం స్థానిక 41వ వార్డులో నిర్వహించిన బాబు ష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్బంగా ప్రతి ఇంటికి వెల్లి టిడిపి మిని మేనిఫెస్టోలో ప్రకటించిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణి చేశారు. కార్యక్రమంలో 41 వార్డు ఇంచార్జ శూలం శివప్రసాద్, మహేష్, సుబ్బయ్య, బాలరాజు, వెంక టయ్య, బాబు, కొండయ్య, నరసింహ, వెలవలి పద్మనాభరెడ్డి, కడప పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆవుల దస్తగిరయ్య, పొట్టిపాటి గంగాధర్, కృష్ణారెడ్డి, రాఘవ, సునీల్, మస్తాన్ గోలె, కరీముల్లా, సురసుర శ్రీనివాసులు, పర్లపాడు చంద్ర, ప్రొద్దుటూరు రూరల్ మండల ఉపాధ్యక్షుడు షరీఫ్ కవి, టీఎన్‌టీయూసీ పట్టణ ఉపాధ్యక్షుడు మాబు, మధుబాబు, నందమూరి షరీఫ్, అమృతనగర్ బాబా ఫకృద్దీన్, చౌటపల్లి శివ, నర్సింహులు, సుబ్రమణ్యం టిడిపి నాయ కులు, కార్య కర్తలు, నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

## వికసిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

ప్రొద్దుటూరు డిసెంబర్ 24, ప్రభాతవార్త



అమ్మ హెల్పింగ్ హ్యాండ్ కువైట్ ఆధ్వర్యంలో గోపవరం మండ లం లోని అడుసువారిపల్లె గ్రామానికి చెందిన అంకాల రమణమ్మ జ్ఞాపకార్థం ఆమె కుమారుడు మల్లికార్జున, కోడలు రాధా సహకారంతో ప్రొద్దుటూరులోని వీరబ్రహ్మేంద్ర వృద్ధా శ్రమంలో వికసిత ఫౌండేషన్ అధ్యక్షురాలు శూలం లక్ష్మిదేవి చేతులమీదుగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వికసిత ఫౌండేషన్ అధ్యక్షు రాలు శూలం లక్ష్మిదేవి మాట్లాడుతూ తల్లి జ్ఞాపకార్ధం వృధ్ధులకు అన్న దాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని, భవిశ్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు.

## మదరసా, మసీదు నిర్మాణానికి రూ.50వేలు ఆర్థిక సాయం

### – వీఎస్ అమీర్‌బాబు

కడప వైద్యవిభాగం, డిసెంబరు 24, ప్రభాతవార్త



నగరంలోని అగాడివీధిలో నూతనంగా మదరసా మసీదు నిర్మాణానికి శంకుస్థాపన చేయ డం జరిగింది. ఈ కార్య క్రమంలో టీడీపీ మాజీ ఇన్‌చార్జి వి.ఎస్. అమీర్‌బాబు మాట్లాడుతూ ముస్లిం మైనార్టీ పిల్లలందరూ చదువులో వెనకబడి ఉన్నారని ముఖ్యంగా నిరక్షరాస్యతను తగ్గించాలని మదరసాలో ఎక్కువగా పేద ప్రజలు నివసించే ప్రాంతంలో నిర్మించడం జరుగుతుంది. కావునా దీనిని అందరూ కలిసి సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ మసీదు మదరసా నిర్మాణానికి రూ.50 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. కడప నగరం లోని ముస్లిం మైనార్టీలందరూ కలిసి ఈ మదరసా మసీదు నిర్మాణానికి తమ వంతు సహాయం చేయాలని ఆయన కోరారు.

## జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక సమావేశం

కడప వైద్యవిభాగం, డిసెంబరు 24, ప్రభాతవార్త



జాతీయ చేతివృత్తుల ఐక్య వేదిక పార్టీ సమావేశం స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఆదివారం ఉదయం జరిగిం ది. కడప అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న అవ్వారు మల్లికార్జున మద్దతు దారుల పోలింగ్ బూతు నాయ కుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అధిక సంఖ్యాకులకు అధికారం రావాలని డబ్బు లేని రాజకీయం రావాలని మద్దతు దారులు అవ్వారు మల్లికార్జునను గెలిపించేందుకు చర్చించడం జరిగింది. ఆ దిశగా 268 బూతులలో సంబంధించిన బూతు కమిటీ నాయ కులను అవ్వారు మల్లికార్జున నియమించడం జరిగింది. కడప నుంచి బలహీన వర్గాల నాయకుడు అయిన అవ్వారును గెలిపించాలని మద్దతుదారులు ఏకీభవిం చారు. ప్రతి బూతులో ఓటు శాతం పెంచుకుంటే మా ఓట్లు మేమే వేసుకుంటా మన్నారు. అగ్రకుల నాయకులు ఒకరు అధికారం ఉందని మరొకరు ధనం ఉందని, వారి ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారని నాయకులు పేర్కొ న్నారు. బలహీన వర్గాల నాయకుడు అవ్వారు మల్లికార్జునను గెలిపించుకోవాలని సమావేశంలో ముక్తకంఠంతో పలికారు. కార్యక్రమంలో బీసీ మహాసభ జిల్లా కన్వీనర్ టీవీ రమణ, ఎస్సీ, ఎస్టీ, హ్యూమన్ రైట్స్ జేవీవీ రమణ, ఎస్సీ నాయ కులు, వీఆర్ శంకర్, ఎమ్మార్పీఎస్ నాయకులు బీసీ గంగులు, సోషలిస్టు నాయకులు ప్రతాపరెడ్డి పాల్గొన్నారు.

## సబ్ జూనియర్ సాఫ్ట్ టెన్నిస్ జాతీయ స్థాయి ఎంపికలు

కడప కార్పొరేషన్, డిసెంబరు 24, ప్రభాతవార్త



కడప జిల్లా సబ్ సాఫ్ట్ టెన్నిస్ క్రీడాకారుల బాలికల విభాగంలో కమలా పురానికి చెందిన ఎం.మోక్ష, బాలుర విభాగంలో కడపకు చెందిన యూజిత్ నాథ్, సబ్ జూనియర్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక య్యారు. ఈనెల 26 నుంచి 31 వరకు తమిళనాడు రాష్ట్రంలోని వేలూరు పట్టణంలో జరగబోయే జాతీయ స్థాయి పోటీలలో వీళ్లు ఆడబోతున్నట్లు కడప జిల్లా సాఫ్ట్ టెన్నిస్ అసోసియేషన్ కార్య దర్శి డి.రేవంత్ పేర్కొన్నారు. జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు పురుషోత్తంరెడ్డి, క్రీడాకారులను అభినందించారు.

## సీఎం జగన్ అంగన్‌వాడీల సమ్మెపై స్పందించాలి

జమ్మలమడుగు, డిసెంబరు 24, ప్రభాతవార్త



ఎన్నికలకు ముందు సీఎం జగన్ ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చా లని, అంగన్‌వాడీల కనీస వేతనం, న్యాయమైన డిమాండ్లను అమలు చేయాలని సీపీఐ జమ్మల మడుగు కార్యదర్శి ప్రసాద్ తెలి పారు. ఈ సందర్బంగా ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ గత 13 రోజులుగా అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు చేస్తున్న సమ్మెను ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. తక్షణమే వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం అమలు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు ముని రెడ్డి, వెంకటరమణ, మధు, జయశంకర్ పాల్గొన్నారు.

## బలిజ సంఘం ఆధ్వర్యంలో అడాచైర్మన్ జన్మదిన వేడుకలు



బద్వేలు, డిసెంబరు 24 ప్రభాతవార్త :

అడా చైర్మన్ సింగసాని గురుమోహన్ జన్మదిన వేడుకలు బలిజ సంఘం ఆధ్వర్యంలో నిర్వ హిం చారు. ఆదివారం బలిజ సంఘం కార్యాలయంలో అడా చైర్మన్ సింగసాని గురుమోహన్ స్వ యంగా విచ్చేసి కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్బంగా బలిజసంఘం అధ్యక్షులు దద్దం వెంకటేశ్వర్లు (డి.వి.) ,ప్రధాన కార్యదర్శి కొర్రపాటి సురేంద్ర, సింగంశెట్టి వెంకటసుబ్బయ్య, గనమంతు రాజేష్, పెద్ది సుధాకర్, పెరుగు వెంకటయ్య, దద్దం నాగార్జున, చిన్ని సుబ్బా రావు, ఉపాధ్యాయులు వెంకట్, సురేష్, పండుగాయల రమణయ్య, హరి, నారాయణ స్వామి, కుప్పాల మురళి,ఎల్ఐసీ సుబ్బారావు,కుప్పాల వెంకట రమణ, మరి కొంతమంది బలిజ సోదరులు పాల్గొని జన్మదిన వేడుకలు తెలిపారు. బలిజ ఐక్యత కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. ఈరోజు అడా చైర్మన్ సింగసాని గురుమోహన్ బలిజలకు ఒక అండగా నిలిచారని, ఇలాంటి పదవులు గురు మోహన్ ఎన్నో అలకంకరించి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని మనసూ ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు.

## రాజంపేటకు భవిష్యత్తులో శిల్పారామం, స్టేడియం

రాజంపేట అర్బన్, డిసెంబరు 24 ప్రభాతవార్త

రాజంపేట మున్సిపాలిటి రోజు రోజుకు వేగంగా అభివృద్ధి చెందుతున్న పట్టణాల్లో ఒకటి. మున్సిపాలిటి అవసరాలకు స్టేడియం నిర్మాణానికి, శిల్పారామం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని రాజంపేట మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కోరారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ రాజంపేట మున్సిపాలిటికి జాతీయ రహదారి పక్కనే 14 ఎకరాల స్థలాన్ని కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అత్యంత విలువైన ఈ స్థలం కేటాయింపు జరిగిన నేపథ్యంలో పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. రాజంపేట మున్సిపాలిటిలో టిడ్కో ద్వారా ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు గత ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ప్రభుత్వం కడప – చెన్నై ప్రధాన రహదారిలోని హౌసింగ్ కార్యాలయానికి పక్కనే ఉన్న ఎర్రబల్లె గ్రామానికి సమీపంలో స్థలాన్ని కేటాయించింది. అయితే ప్రభుత్వం మారిన తర్వాత టిడ్కో ఇళ్ల నిర్మాణం నిలిచిపోయింది. ఈ నేపథ్యంలో ఈ స్థలాన్ని కేంద్రియ విద్యాలయానికి కేటాయించారు. అయితే వారు ఈ స్థలం అనువుగా లేదని చెప్పడంతో ఈ విలువైన స్థలంపై కొందరు నేతల కన్ను పడింది. ఈ నేపథ్యంలోనే రాజంపేట మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి సిఎంను కలిసి ఈ స్థలం మున్సిపాలిటికి కేటాయించాలని కోరారు. ఈ మేరకు పూర్తి వివరాలను సిఎంకు వివరించారు. సిఎం ఆదేశాలతో కార్యదర్శి ధనుంజయ్యరెడ్డి ద్వారా కలెక్టర్‌కు ఆదేశాలు వెళ్లాయి. కలెక్టర్ ఆదేశాలతో రాజంపేట తహశిల్దారు సుబ్రమణ్యంరెడ్డి సర్వేయర్ వెంకటసుబ్బయ్యను ఈ స్థలాన్ని పరిశీలించారు. సమగ్ర సర్వే అనంతరం కలెక్టర్ ఆదేశాల మేరకు సబ్‌డివిజన్ చేసి కలెక్టర్‌కు నివేదిక పంపారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ తాళ్లపాక రెవెన్యూ పొలంలోని సర్వేనంబరు 1274/1లో 1.17 ఎకరాలు, 2లో 2.41 ఎకరాలు, 4లో 0.78 ఎకరాలు, 5లో 3.41 ఎకరాలు, 6లో 0.23 ఎకరాలు గుర్తించి ఇండోర్ స్టేడియానికి కేటాయించారు. అలాగే 1274/7లో 2.32 ఎకరాలు, 8లో 2.05 ఎకరాలు, 9లో 1.59 ఎకరాలు, 10లో 0.04 ఎకరాలు గుర్తించి శిల్పారామానికి కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఈ స్థలాని న్ని రాజంపేట మున్సిపాలిటికి స్వాధీనం చేసి ఉత్తర్వులు జారీ అయ్యాయి. త్వరలోనే కేటాయించిన 14 ఎకరాల స్థలాన్ని సర్వే కూడా పూర్తయిన నేపథ్యంలో ప్రహరీగోడ నిర్మించేందుకు మున్సిపాలిటి రంగం సిద్ధం చేస్తోంది. పట్టణానికి కేవలం 200 కిలోమీటర్ల దూరంలో ఈ విలువైన స్థలం కేటాయించడం వల్ల భవిష్యత్తు అవసరాలకు ఎంతో ఉపయోగపడనుంది.

## జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు విజయవంతం

ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 24, ప్రభాతవార్త



బాషా అథ్లెటిక్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం అనిబిసెంట్ మున్సి పల్ హైస్కూల్ క్రీడా మైదా నంలో 14, 16సంవత్స రాల లోపు బాల బాలిలకు జిల్లా స్థాయి అథ్లెటిక్ పోటీలు నిర్వహించ బడ్డాయి. ఈ పోటీలలో జిల్లా నలు మూలల నుండి 300మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఇందులో 14 సంవత్స రాల బాల బాలికలకు 60మీ, 600మీ, హైజంప్, లాంగ్‌జంప్, షార్ట్ పుట్ క్రీడాంశాలు నిర్వహించారు. గెలుపొందిన వారికి ప్రశంసాపత్రాలు అందచేశారు. ఈ క్రీడలలో అత్యున్నత ప్రతిభను కనబరిచి జిల్లా జట్టుకు ఎంపికైన వారు శ్రీలతరెడ్డి(జడ్పీ హైస్కూల్ గర్ల్స్, కడప), వీరభవ్యరెడ్డి(జీవన జ్యోతి హైస్కూల్, ప్రొద్దుటూరు), ఎస్.శశికళ(జడ్పీ హైస్కూల్, తాళ్లమాపురం), కౌశిక నారాయణ (జడ్పీ హైస్కూల్, బద్వేల్), తేజేశ్వర్‌రెడ్డి(వేదాస్ హైస్కూల్, కడప), గురుదేవా (రమణమహర్శి, ప్రొద్దుటూరు), సాయి (కడప), వీరిని కడప జిల్లా తరపున ఫిబ్రవరి లో గుజ రాత్‌లో జరగబోయే నేషనల్ ఇంటర్ డిస్ట్రిక్ట్ జూని యర్ అథ్లెటిక్ మీట్‌లో పాల్గొంటారు. క్రీడల నిర్వహణకు సహకరించిన వ్యాయామ సంచాలకులు వెంక ట సుబ్బయ్య, లక్ష్మి, అంకారావు, శ్రీనివాసులు, ఓబయ్య, ప్రణవి, నాగే శ్వర రావు, రామాంజి, అనిల్, ఖాదర్‌రెడ్డి సీనియర్ క్రీడాకారులు రఫి, రబ్బానికి నిర్వా హకులు అహ్మర్ బాష, బాష అథ్లెటిక్ ఫౌండేషన్ జిల్లా అథ్లెటిక్స్ సంఘం అధ్యక్షులు బసిరెడ్డి వీరకళ్యాన్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

## జనసేనలో 300 మంది చేరిక : శ్రీనివాసరాజు



నందలూరు డిసెంబర్ 24,ప్రభాతవార్త

రాజంపేట నియోజకవర్గం జనసేన పార్టీ నాయకుడు యల్లటూరి శ్రీనివాసరాజు పార్టీ కార్యకర్తలతో కలిసి ఆదివారం నందలూరు మండ లం లోని పాటూరు పంచాయతీ లో ఇంటింటా కార్యక్రమం నిర్వహిం చారు. తురకపల్లె, ఎస్సీ కాలనీ, గంగెద్దుల పల్లి, పెద్దూరు గ్రామా లలో జనసేన పార్టీ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆ గ్రామాలకు చెందిన ప్రజలు కార్య కర్తలు యూత్ పవన్‌కళ్యాణ్ ఆశయాలకు ఆసక్తులై యల్లటూరి శ్రీనివాసరాజు ఆధ్వ ర్యంలో వైసీపీ, టీడీపీ నుంచి జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పై గ్రామాల నుంచి సూమారు 300కు పైగా వలస వచ్చిన వారిని పార్టీ కండువా కప్పి శ్రీనివాసరాజు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పవన్ కళ్యాణ్ ఆశయాలే ప్రజలకు పెద్ద భరోసాను కల్పిసు న్నాయని, ఆయన ఆశయాల పట్లే తెలుగు దేశం పార్టీ అధినేత కూడా ఆయన మద్దతు కోరి రెండు పార్టీలు కలిసి సమ్మేళనంతో పోటి చేసి అధికారంలోకి రాబోతున్నాయి అన్నారు. పార్టీ అధికారంలోకి వస్తే పార్టీని నమ్ముకున్న ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు ఉంటుం దని ఆయన తెలియజేశారు.

## మహ్మద్ రఫీ పాటలను మరువలేము

కడప వైద్యవిభాగం, డిసెంబరు 24, ప్రభాతవార్త



మహ్మద్ రఫీ తమ పాటలతో ఎంతో మంది అభిమానులను సంపాదించు కున్న మహా గాయ కుడు అమర గాయకుడు మహ్మద్ రఫీ అని ప్రముఖ గాయ కులు బాషా అన్నారు. ఆదివారం అమర గాయ కుడు స్వర్గీయ మహ్మద్ రఫీ 99 వ జయంతి సందర్బం గా రాయల్ కరీం సేవా సమితి ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం బాషా మాట్లాడుతూ మహ్మద్ రఫీ ఎన్నో హిందీ చిత్రాల పాటలు పాడి ఎంతో మంది మన్ననలు పొందారని ఆయన పాటలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాయల్ సేవా సమితి అధ్యక్షులు అబ్దుల్ రాయల్ కరీముల్లా, అన్వర్‌బాషా, గోరాథా, మహ బూబ్ బాషా పాల్గొన్నారు.

## శ్రీరాజీవ్ హైస్కూల్‌లో సెమి క్రిస్మస్ వేడుకలు

ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 24, ప్రభాతవార్త



స్థానిక గురువయ్యతోట వీధిలో గల శ్రీరాజీవ్ హైస్కూల్‌లో చైర్మెన్ రాజేష్, కరస్పాండెంట్ సుధాకర్ ఆధ్వర్యంలో శనివారం సెమి క్రిస్మస్ వేడుకలు పాఠశాల ప్రాంగణంలో నిర్వహించారు. క్లాస్ టీచర్స్ దయానా, ప్రసన్న, హెడ్మా ష్టర్ టెస్సిలు క్రీస్తు జననం ఎలా జరిగింది అనే విధానాన్ని పాటల రూపంలో పిల్లలు వేశధారణలలో వివరించారు. పిల్లల పాటలు, నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. శాంటక్లాజ్(క్రిస్మస్ తాత) వేష ధారణ అందరిని ఆకర్శించింది. కార్యక్రమంలో స్కూలు యాజమాన్యం, ఉపా ధ్యాయులు, విధ్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 13వ రోజుకు చేరిన అంగన్‌వాడీ సమ్మె

లక్కిరెడ్డిపల్లె, డిసెంబరు 24, ప్రభాతవార్త



అంగన్‌వాడీల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు రిలే నిరాహారదీక్షలు కొనసాగిస్తామని ప్రాజెక్ట అధ్యక్షురాలు సుకుమారి పేర్కొన్నా రు. ఆదివారం స్థానిక ఐసీడీఎస్ కార్యా లయం ఎదుట 13వ రోజు అంగన్ వాడీల నిరాహారదీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకురాలు సుకుమారి మాట్లాడుతూ అంగన్‌వాడీలు పాఠశాలలు మానేసి దీక్షలు చేస్తున్నా ప్రభుత్వం ఇంత వరకు పట్టించుకోలే దన్నారు. తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించే వరకు ఉద్య మిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కార్యదర్శులు ఓబులమ్మ, ప్రభా వతి, సెక్టార్లు శ్రీవాణి, నాగమణి, నాగవేణి, లక్ష్మీదేవి, రుక్మిణి, శారద, అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

## మరుగున పడుతున్న ప్రాచీన కళలు

కడప వైద్యవిభాగం, డిసెంబరు 24, ప్రభాతవార్త



నానాటికి మరుగున పడు తున్న ప్రాచీన కళలను వెలుగులోకి తీసుకు రావాలనే ఉద్దేశంతో కడప రెడ్డి సేవా సమితి వారు సంక్రాంతి సంబరాలు గ్రామీణక్రీడలు, కళలు పేరుతో అధ్యక్షులు నాగిరెడ్డి, లెక్కల కొండారెడ్డి, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి ఆదినారాయణరెడ్డి ఆధ్వర్యంలో శివశివాని స్కూలు ప్రాంగణంలో కోలాటం, చెక్కబజన పోటీలు నిర్వహించారు. కోలాటం పోటీలలో 14 బృం దాలు, చెక్క భజన పోటీలలో 3 బృందాలు పాల్గొ న్నాయి. కోలాటం పోటీలో ప్రథమ బహుమతి రూ.20వేలు, 2వ బహుమతి రూ.10వేలు, అలాగే చెక్కభజన పోటీలలో మొదటి బహుమతి రూ.20వేలు, 2వ బహుమతి రూ.10 వేలు నిర్వాహకులు అందేశారు. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా మూల రామ సుబ్బారెడ్డి, ప్రముఖ చెక్క భజన కళాకారుడు పుల్లయ్య, ప్రముఖ కళాకా రుడు ఈశ్వర్‌రెడ్డి, బంగారు విశ్వరూప ఆచారిలు వ్యవ హరించారు. వ్యాఖ్యాతలు ఎలమర్తి మధుసూదన్ వ్యవహరించారు. కార్య క్రమం లో కార్యవర్గ సభ్యులు పద్మప్రియ చంద్రారెడ్డి, వెంకటరెడ్డి, అశోక్‌రెడ్డి, ఆనంద్ కుమార్‌రెడ్డి, రాఘవరెడ్డి, ప్రముఖ చరిత్రకారుడు కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి గారూ....నాకు నష్టపరిహారం ఇప్పించండి

### టి.కొత్తపల్లి రైతు బండి నారాయణ వినతి



తన పొలంలో అధికారులు వేసిన హద్దులు చూపుతున్న రైతు నారాయణ

మైదుకూరు రూరల్,డిసెంబర్ 24,ప్రభాతవార్త:

మైదుకూరు మండలం తిప్పిడిపల్లి పంచాయితి పొలంలోని టి.కొత్తపల్లి గ్రామంలో నివసించే బండి నారాయణకు పొలంలోని సర్వే నెంబర్ 164లో 0.75 సెంట్లు భూమి ఉంది. ఈ భూమిలో 6 లైన్ గ్రీన్ ఫీల్డ్ హైవే అధికారులు 0.45 సెంట్లు భూమి తీసుకొని వ్యవసాయ భూమిలో హద్దులు వేశారు. భూమి తీసుకున్న రైతుల్లో చాలా మందికి నష్టపరిహారాన్ని వారి అకౌంట్లో అధికారులు జమ చేశారు. అయితే బండి నారాయణకు మాత్రం ఇప్పటి వరకు అధికారులు నష్టపరిహారం చెల్లించలేదు. రైతు కూలి పని చేసుకుని జీవించే ఆయనకు వయసు రీత్యా 60 సంవత్సరాలు దాటాయి. ఈ వయసులో ఆయన ఇతరత్రా ఏ పనీ చేసుకోలేదు.

నష్టపరిహారం కోసం నారాయణ పలుమార్లు రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరిగినా అధికారులు ఏమాత్రం స్పందించలేదు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కడప జిల్లాలో మూడు రోజులు పర్యటించనున్నారని తెలుసుకున్న నారాయణ పత్రికా ముఖంగా తన బాధను ముఖ్యమంత్రికి విన్నవించుకున్నారు.

సీఎం సారూ... మీరు రాజన్న బిడ్డ...మాకు న్యాయం చేస్తారని భరోసాతో సమస్యను మీ దృష్టికి తెస్తున్నా... మాకున్న కొంత భూమిలో జీవనోపాధి కోల్పోతున్న సర్వే నెంబర్ 164 లో 0.75 చెట్ల భూమిలో బోర్లు, టేకు, వేప మొక్కలు నాటుకున్నాం. అయితే అధికారులు 6లైన్ గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు ఏర్పాటు సందర్భంగా మా భూమిలో కొంత తీసుకుని హద్దులు వేశారు. ఆ సమయంలో నష్టపరిహారం ఇస్తామని హామీ కూడా ఇచ్చారు. అయితే ఇప్పటి వరకు నాకు ఎలాంటి నష్టపరిహారం చెల్లించలేదు. పలుమార్లు రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరిగినా ఫలితం లభించలేదు. మీరైనా స్పందించి నాకు న్యాయం చేస్తారన్న ఆశతో మీకు నా సమస్యను విన్నవించుకుంటున్నాను... అంటూ నారాయణ తన ఆవేదనను వెలిబుచ్చారు.

# కలికిరిలో నవ్యాంధ్ర టూవీలర్ మెకానిక్‌ల భారీ ర్యాలీ



కలికిరి, డిసెంబరు 24, ప్రభాతవార్త:

కలికిరిలో ఆదివారం నవ్యాంధ్ర టూవీలర్ మెకానిక్‌ల అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ ర్యాలీ విజయవంతమైంది. ఈ ర్యాలీ శ్రీ ఎల్లమ్మ దేవత ఆలయం నుంచి ప్రారంభమై పీలేరు రోడ్డు మార్గంలో ఉన్న అజయ్ ఫంక్షన్ హాలు వద్ద జరిగిన సమావేశం వరకు ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీలో అన్నమయ్య జిల్లా నుంచే కాకుండా కడప, గుంటూరు జిల్లాల నుంచి అధిక సంఖ్యలో సభ్యులు, అసోసియేషన్ నాయకులు పాల్గొనడంతో ర్యాలీ విజయవంతం అయ్యింది. ర్యాలీ అనంతరం అజయ్ ఫంక్షన్ హాలులో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నవ్యాంధ్ర టూవీలర్ మెకానిక్‌ల అసోసియేషన్ ఏపీ రాష్ట్ర టూవీలర్ మెకానిక్‌ల అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ బహదూర్‌ఖాన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మెకానిక్‌లను ఆదుకోవాలన్నారు. మెకానిక్‌లకు మండల కేంద్రాల్లో పట్టణం బయట ఒక ఖాళీ ప్రదేశం వర్క్‌షాప్‌లు పెట్టుకోవ డానికి కేటాయించాలన్నారు. ప్రస్తుతం మెకానిక్‌లు షెడ్లకు అద్దె కట్టలేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. మెకానిక్‌లకు ఆరోగ్య భద్రత కూడా కల్పించాలని, రాష్ట్ర ప్రభుత్వం ఇన్సూరెన్స్ పథకం అమలు చేయాలన్నారు. మెకానిక్‌ల పిల్లలకు కళాశాలలోనూ, పాఠశాలల్లో ఫీజు రాయితీ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. అదే విధంగా టూవీలర్ మెకానిక్‌లకు ప్రభుత్వం మంజూరు చేసే కాలనీలలో ఇళ్ల మంజూరు చేయాలన్నారు. కార్మికులకు ఏ సమస్య వచ్చినా అందరమూ ఐకమత్యంగా సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ నవ్యాంధ్ర టూవీలర్ అసోసియేషన్ వ్యవస్థాపకులు సుభాన్, రాష్ట్ర నాయకులు వెంకటేశ్వర్లు, వేంపల్లె సయ్యద్, పాలగిరి, రాయచోటి అస్లాం, ఖదీర్, మస్తాన్, కలికిరి మండలం నవ్యాంధ్ర టూవీలర్ మెకానిక్‌ల మండల అధ్యక్షులు చాన్ బాషా, మండల ఉపాధ్యక్షులు ఎస్.జావీద్, మండల సెక్రటరీ ఎస్.గౌస్, జాయింట్ సెక్రటరీ రమణ, ఎపార్సనల్ ప్రెసిడెంట్ బి.నసీర్ అహ్మద్, అడ్వైజర్ చంద్ర, ట్రెజరర్ జమీల్ బేగ్, పార్సనల్ ఉపాధ్యక్షులు మురాసావల్లీ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అదృశ్య కేసును ఛేదించిన పోలీసులు



కలికిరి, డిసెంబరు 24, ప్రభాతవార్త

కలికిరి మండలం నుంచి అదృశ్యమైన ఓ వివాహితను, ఆమె పిల్లలను ఎట్టకేలకు తల్లిదండ్రులకు పోలీసులు అప్పగించారు. పోలీసుల కథనం మేరకు.. మదనపల్లె మండలం కొత్తవారిపల్లెకు చెందిన వివాహిత మౌనిక తన భర్త నిరంజన్‌తో గొడవపడి తన ఇద్దరు పిల్లలను కలికిరి మండలం ముర్రేవాండ్లపల్లెలోని తన పుట్టింటికి చేరుకుంది. కానీ అక్కడ తమ తల్లిదండ్రులకు భారం కాకూడదని ఈనెల 9న అదృశ్యమైంది. దీంతో మౌనిక తల్లి శ్రీదేవి ఈనెల 12న కలికిరి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఎస్సై ఎస్.కె.రహీముల్లా అదృశ్యం కేసు నమోదు చేసి దర్యాప్తు ముమ్మరం చేశారు. ఎస్సై సాంకేతిక నైపుణ్యంతో వివాహిత మౌనిక హైదరాబాదులో ఉన్నట్లు గుర్తించి తన సిబ్బంది అయిన ఏఎస్సై మధుసూదనాచారి కానిస్టేబుళ్లు ఎల్.రాజా, మునిరత్నం, అమర్‌నాథ్, నాగభూషణం వివాహితను, ఆమె పిల్లలను కలికిరి పోలీసు స్టేషన్‌కు తీసుకొచ్చి తల్లిదండ్రులకు అప్పగించారు.

# రాష్ట్రంలో అరాచకపాలన సాగుతోంది

## డిసిసి అధ్యక్షులు షేక్ అల్లాబకాస్



మదనపల్లె, డిసెంబర్ 24 ప్రభాతవార్త :

రాష్ట్రంలో, దేశంలో అరాచకపాలన కొనసాగుతోందని అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ అల్లాబకాస్ తెలిపారు. ఆదివారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు రెడ్డిసాహెబ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ పట్టణంలోని సీనియర్ నాయకులు డాక్టర్ ఎస్‌కె.బాషా రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులుగా నియామకం అయ్యారన్నారు. కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో, దేశంలో ఆదరణ లభిస్తోందన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని కూల్చివేస్తోందన్నారు. కేంద్రానికి మద్దతు ఇచ్చే కులాలకు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగనీయకుండా కుట్రలు పన్నుతున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించి గెలిపిస్తే పేద ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ కృషి చేస్తుందన్నారు. రాహుల్‌గాంధీ నాయకత్వాన్ని బలపరచి ఆయనను ప్రధాని చేయాలన్నారు. రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతోందన్నారు. అనంతరం మైనార్టీ నాయకులు షమీర్ అధ్వర్యంలో పలువురు పార్టీలో చేరారు. కార్యక్రమంలో రూరల్ అధ్యక్షులు సురేంద్రరెడ్డి, శరత్‌కుమార్‌రెడ్డి, జిలాని, లక్ష్మనరెడ్డి, ముక్తియార్, పర్వీన్‌తాజ్, సద్దాంహుస్సేన్, అమీర్‌జాన్‌ఖాన్, రసూల్‌అహ్మద్, నిమ్మనపల్లె, రామసముద్రం మండలాలకు చెందిన కార్యకర్తలు పాల్గొన్నారు.

# ములకలచెరువును కప్పేసిన పొగమంచు



ములకలచెరువు, డిసెంబర్ 24 ప్రభాతవార్త :

ములకలచెరువును ఆదివారం ఉదయం దట్టమైన పొగమంచు కమ్మేసింది. పొగమంచు అలుముకొని బాణుడు కూడా చిన్నబ్యోఇ ముఖం చాటేశాడు. ఉదయం 10గంటలైనా ఇక్కడ ఎండ జాడలేదు. దట్టమైన పొగమంచు కారణంగా ముంబాయి చెన్నై జాతీయరహదారిలో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎదురూ వచ్చే వాహనాలు కనిపంచకపనోవడంతో లైట్లు వేసుకొని నిదానంగా వెళ్ళాల్సి వచ్చింది. చలి తీవ్ర కూడా ఎక్కువ కావడంతో ప్రజలు గజ గజ వణికిపోయారు.

# జనసేన రాష్ట్ర సెక్రటరీకి సన్మానం



మదనపల్లె, డిసెంబర్ 24 ప్రభాతవార్త :

జనసేనపార్టీ రాష్ట్ర సెక్రటరీ శ్రీ ఆమంచి స్వాములు,దాసిరి రామాంజులు జనసేన పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. నియోజకవర్గ జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు, ఉమ్మడి చిత్తూరుజిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనితలు సన్మాన కార్యక్రమం చేపట్టారు. శ్రీక్రిష్ణదేవరాయుల కాంస్య విగ్రహ ప్రతిష్ట ఆవిష్కరణ మహోత్సవ వేడుకలకు హాజరైన ఆయనను మర్యాద పూర్వకంగా కలసి సన్మాన కార్యక్రమం చేపట్టారు. అనంతపురం జిల్లా లోని బుగ్గపట్నం గ్రామంలో శ్రీక్రిష్ణదేవరాయుల విగ్రహ ఆవిష్కరణ మహోత్సవ వేడుకలకు నిర్వహకులుగా వ్యవహరించిన సుబ్రమణ్యం సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగాజనసేన రాష్ట్ర సెక్రటరీ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో జనసేనను ఆదరించి గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు హరిప్రసాద్, శంకర్, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్‌కు ముస్తాబైన చర్చీలు

రామసముద్రం, డిసెంబర్ 24 ప్రభాతవార్త :



మండలంలో క్రిస్మస్ వేడుకలకు ప్రార్థన మందిరాలు సిద్ధమవుతున్నాయి. ఏసుక్రీస్తు పుట్టినరోజు వేడుకలకు ముస్తాబు అయ్యాయి. మండలంలోని రామ సముద్రం, చెంబకూరు, వనగాని పల్లె, గూకుంట చర్చిలలన్లో విద్యుత్ దీపాలతో అలంకరణ చేశారు. వందల ఏళ్ళనాటి చరిత్ర కలిగిన కర్నాటక బార్డర్ లో వెలిసిన గూకుంట గ్రామంలో సాంటాప్రాన్సీష్ క్లైవియర్ చర్చి విద్యుత్ దీపాలతో అలంకరణ చేశారు. రెల్లిగడ్డితో పాక నిర్మించి విగ్రహాలను ఏర్పాటు చేశారు. గూకుంట చర్చికి ఇతర రాష్ట్రాల నుంచి వస్తారని తెలిపారు. ఎంపిపి కుసుమకుమారి క్రిస్టియన్ల సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా శ్రీలక్ష్మీ జనార్థనస్వామి గరుడోత్సవం

రామసముద్రం, డిసెంబర్ 24 ప్రభాతవార్త :



మండల కేంద్రంలో వెలసిన శ్రీలక్ష్మీ జనార్థనస్వామి ఆలయం నందు అత్యంత వైభవంగా గరుడోత్సవం నిర్వహించారు. స్వామికి ఉదయం వేకువ జామున సుప్రబాతసేవతో స్వామిని మేలు కొలువు వేదమంత్రాలతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం గరుడసేవ ముందు వందలమంది కళాకారులచే భజన లు కోలాటాలు నిర్వహించారు. కార్యక్రమంలో బాస్కర్‌గౌడు, కిట్టేగౌడు, చిన్నబాబు, భరత్, మంజునాథ్, వాలీశ్వరస్వామి ధర్మకర్త లక్ష్మీపతి, కమిటీ సభ్యులు మధు,రామచంద్ర,శ్రీనివాసులు పాల్గొన్నారు.

# దేశాన్ని అగ్రగామిగా నిలపడమే మోదీ లక్ష్యం




ములకలచెరువు, డిసెంబర్ 24 ప్రభాతవార్త :

ప్రపంచంలో మన దేశాన్ని అగ్రగామిగా నిలపాలన్నదే ప్రధానమంత్రి నరేంద్రమోడీ లక్ష్యమని బిజెపి రాష్ట్ర కోఆపరేటీవ్ సెల్ జాయింట్ కన్వీనర్ గోపాల్‌రెడ్డి తెలిపారు. మండలంలోని వేపూరికోటలో ఆదివారం వికసిత్ భారత్ సంకల్పయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం తమవిగా చెప్పుకోవడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సునీత సుదర్శన్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ మంగరాజు, మండల అధ్యక్షులు పివిజయరామ్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి బయ్యారెడ్డి, నారాయణ, మునీంద్ర, మనోహర్‌గౌడు, వైసిపి మల్లికార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా నగరోత్సం



పీలేరు, డిసెంబరు 23 ప్రభాతవార్తః

వైకుంఠ ఏకాదశి సందర్భంగా రెండవరోజు ద్వాదశి సందర్భంగా శ్రీపద్మావతి ఆండాల్ శ్రీవెంకటేశ్వరస్వామి ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి పట్టణంలో నగరోత్సవం నిర్వహించారు. భక్తులు స్వామివారికి కొబ్బరికాయలు కొట్టారు. అనంతరం స్వామివారు భక్తులకు ప్రసాదాలను పంపినీ చేశారు. నగరోత్సవంలో భక్తులు కోలాటాలు నిర్వహించారు.

# కె.రామిగానిపల్లెలో చోరీ

తంబళ్లపల్లె, డిసెంబరు 24, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలం కన్నెమడుగు పంచాయతీ కె.రామిగానిపల్లెలో బంగారు, నగదు దొంగలు దోచుకెళ్లిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. కె.రామిగానిపల్లెకు చెందిన వెంకట సుబ్బారెడ్డి శనివారంసాయంత్రం తన ఇంటి తలుపులు మూసుకొని పొలం పనుల నిమిత్తం వ్యవసాయ బోర్ల వద్దకు వెళ్లాడు. అదే సమయంలో కొందరు దొంగలు ఇంటి తాళాలు పగలగొట్టి బీరువాలోని 70 గ్రాములు రెండు సవరల బంగారు నెక్లెస్, 4 ఉంగరాలు, రూ.40వేలు నగదు దోచుకెళ్లారు. పొలం నుంచి వచ్చిన బాధితుడు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ మేరకు హెడ్ కానిస్టేబుల్ శంకర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# చౌడేశ్వరి అమ్మవారికి బిందె సేవ

ప్రొద్దుటూరు క్రైం, డిసెంబరు 24, ప్రభాతవార్త:



పట్టణంలోని ఉప్పరపల్లె క్షేత్రంలో వెలసిన శ్రీ చౌడేశ్వరీ దేవి అమ్మవారికి ఆదివారం బిందె సేవ గ్రామోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలయ పూజారులు విశేష పూజా అభిషేక కార్యక్రమాలు చేపట్టి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు.

# త్యాగరాజ సంగీత మహోత్సవం విజయవంతం చేయండి



పీలేరు, డిసెంబరు 24 ప్రభాతవార్తః

శ్రీశ్రీశ్రీ సద్గురు త్యాగరాజ స్వామి సంగీత మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తిరుపతి వాయిద్య కళాకారుల సంక్షేమ సంఘం రుద్రకోటి సదాశివం తెలిపారు . పీలేరు పట్టణంలో త్యాగరాజస్వామి సంగీత మహోత్సవ ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జనవరి 6వ తేదీ మధ్యాహ్నం తిరుపతి గాంధీ రోడ్డులోని శ్రీవెంకటేశ్వరస్వామి భజన మందిరం నుంచి త్యాగరాజస్వామి చిత్రపటాన్ని ఊరేగింపుగా శ్రీరామచంద్ర పుష్కరిణికి చేరుకుని సంగీత వాయిద్య కళాకారులచే కచేరి నిర్వహించడం జరుగుతుందన్నారు. పీలేరుకు చెందిన సోక్సోఫోన్ విద్వాంసులు కళారత్న, కళాశికరం రేడియో, టీవీ ఏ గ్రేడ్ కళాకారులు, శ్రీశ్రీశ్రీ కంచి కామకోటి పీఠం ఆస్థాన విద్వాంసులు యర్రయ్య బందంతో పాటు నాదస్వర విద్వాన్ ఆవులపాటి శరత్‌బాబు బందంచే నాదస్వరం , తిరుపతి సంగీత నాట్య కళాశాల అధ్యాపకురాలు వందన బందంచే గాత్ర కచేరి తదితర కార్యక్రమాలు ఉంటాయాన్నరు. ఈకార్యక్రమంలో యర్రయ్య, రామయ్య, రాధాకష్ణ, రెడ్డెప్ప, ఆనంద, నాగులు, గోవిందు, మణికంఠ, తదితరులు పాల్గొన్నారు.

# వాకర్స్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్‌గా శరత్‌కుమార్‌రాజు

రాజంపేట అర్బన్, డిసెంబరు 24 ప్రభాతవార్త

వాకర్స్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్‌గా రాజంపేట సీనియర్ న్యాయవాది కొండూరు శరత్‌కుమార్‌రాజు ఎన్నికయ్యారు. ఆదివారం వైజాగ్ ఆంధ్ర యూనివర్సిటి కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన 32వ వార్షికోత్సవ వేడుకల్లో ఈ ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా అక్కడే రాజంపేట వాకర్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా శరత్‌కుమార్‌రాజును సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాధవయ్య నాయుడు, సుధాకర్‌రెడ్డి, ఆర్‌సి ప్రతాప్, వాకర్స్‌క్లబ్ సభ్యులు సుబ్బరామరాజు, కోనేటి రవిరాజు, చేజర్ల సుబ్రమణ్యంరాజు, అమ్మినేని వెంకటయ్యనాయుడు, విశ్రాంత లెక్చరర్ డాక్టర్ పెంచలయ్య, ఎపిజిబి విశ్రాంత మేనేజర్ కొమ్మి రామచంద్రనాయుడు, మోహన్‌రాజు, నలికిరి రెడ్డయ్య, సుబ్బరాజు, దినేష్‌రాజు, దగ్గుపాటి రవి, శంకర్‌నాయుడు, శంకర్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

# తంబళ్లపల్లె టీఎన్ వంశీయుల ఆత్మీయ సమ్మేళనం

తంబళ్లపల్లె, డిసెంబరు 24, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె టీఎన్ కుటుంబాలంటే మంచికి, మానవత్వానికి, దానధర్మాలకు రాష్ట్రంలోనే నిలువెత్తు నిదర్శనం. బ్రిటీష్ హయాంలో గుర్రంకొండ నవాబులకు ఈఎన్ కుటుంబం సన్నిహితంగా ఉండి ఈ ప్రాంత ప్రజలకు కష్ట నష్టాలలో అండగా నిలబడి ఆరాధ్య దైవాలుగా నిలిచారు. ఈ కుటుంబంలో ఎమ్మెల్యేలుగా, ఎంపీలుగా, జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా ఇలా ఎన్నో పదవులు పొంది నిరుపేదలకు సేవ చేసి వేలాది ఎకరాల భూదానం చేసిన చారిత్రాత్మకమైన ఘనత దక్కించుకున్నారు. టీఎన్ రెండు కుటుంబాల ఆద్యులు టీఎన్ వెంకట సుబ్బారెడ్డి, టీఎన్ నాగిరెడ్డి వంశీయులు కాలక్రమేనా తంబళ్లపల్లె నఉంచి మదనపల్లె అక్కడి నుంచి బెంగళూరు, హైదరాబాదు, చెన్నైతో పాటు అమెరికా, రష్యా, ప్రాన్స్ విదేశాల్లో వ్యాపారవేత్తలుగా స్థిరపడ్డారు. అప్పుడప్పుడు తంబళ్లపలెన్లకు వస్తూ పోతూ ఉండేవారు. ఆదివారం దివంగతమాజీ ఎమ్మెల్యే టీఎన్ శ్రీనివాసరెడ్డి, సతీమణి తంబళ్లపల్లె మాజీ ఎంపీటీసీ టీఎన్ ప్రమీలమ్మ, టీఎన్ దినకర్‌రెడ్డి సారథ్యంలో టీఎన్ రెండు కుటుంబాలకు చెందిన మూడు తరాల కుటుంబ సభ్యులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో భాగంగా తంబళ్లపల్లకు చేరుకొని తమ పూర్వీకుల బంగాళ్లను అందులోని నాటితరం జమీందారుల ఫొటోలు వారి జ్ఞాపకాలను పరిశీలించి వారి పాలనను స్మరించుకున్నారు. అనంతరం మల్లయ్యకొండకు చేరుకొని ఆలయంలో మహా శివునికి ప్రత్యేక పూజలు చేశారు. తంబళ్లపల్లె టీఎన్ బంగ్లాలో ఏర్పాటు చేసిన విందు భోజనం, ముఖ్యంగా రాయలసీమ రాగి సంగటి, పలు రకాల వంటకాలు విదేశాల నుంచి వచ్చిన టీఎన్ కుటుంబ సభ్యులు లొట్టలు వేసుకొని తినడం విశేషం. ఈ అపూర్వ సమ్మేళనంలో టీఎన్ కుటుంబం, టీఎన్ అరవిందారెడ్డి, భరత్‌రెడ్డి, పవన్‌రెడ్డి, విశ్వనాథరెడ్డితోపాటు 200 మందికి పైగా టీఎన్ వంశీయులకు చెందిన సభ్యులు పాల్గొన్నారు.

# రేపు మదనపల్లెలో కురబ వార్షికోత్సవ వేడుకలు

## రాష్ట్ర అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు



మదనపల్లె, డిసెంబర్ 24 ప్రభాతవార్త :

పట్టణ సమీపంలోని రామతులసి కళ్యాణ మండపంలో ఈనెల 26న మంగళవారం రాష్ట్ర కురబ, కురమ, కురవ సంఘం ఆధ్వర్యంలో 8వ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు తెలిపారు. ఆదివారం రాష్ట్ర కురబ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శ్రీ భక్తశ్రేష్ట కనకదాస్ 536వ జయంతి సందర్భంగా వార్షికోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి కురబ, కురమ, కుల వృత్తుల ప్రజాప్రతినిధులు ముఖ్య అతిథులుగా విచ్చేస్తారన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి కురబలు ఈ వేడుకలకు విచ్చేయనున్నట్లు తెలిపారు. వైకాపా ప్రభుత్వంలో కురబలకు అన్ని విధాల న్యాయం జరుగుతుందతన్నారు. గత టిడిపి హాయంలోనే కురబలు అన్ని విధాల నష్టపోయారన్నారు. కురబలు రాజకీయంగా చైతన్యం పొందినపుడే అన్ని విధాల అభివృద్ధి చెందుతారన్నారు. రాజకీయ పార్టీలకు అతీతంగా కురబలు అందరూ ఈ వార్షికోత్సవ వేడుకలకు విచ్చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గుడి రామాంజులు, తంబళ్ళపల్లె అధ్యక్షులు గుడే శ్రీనివాసులు, నాయకులు ఓబన్న, రెడ్డప్ప, రవి, రామాంజులు, చంద్రశేఖర్, జబ్బల రవి, చిన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

# జవహార్‌నవోదయ స్కూల్‌లో మెడికల్ క్యాంపు




మదనపల్లె, డిసెంబర్ 24 ప్రభాతవార్త :

మదనపల్లె రూరల్ మండలం వలసపల్లెలోని జవహార్‌నవోదయ స్కూల్ మెడికల్ క్యాంపు నిర్వహించారు. హార్సిలీహిల్స్, లయన్స్‌క్లబ్ స్వాస్థ ఆసుపత్రి నవోదయ పూర్వ విద్యార్థుల సహకారంతో ఈ క్యాంపు నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ గోవిందరావు తెలిపారు. ఇందులో దంతపరీక్షలు, సాధారణ పరీక్షలు, మానసిక వైద్యులచే కౌన్సిలింగ్ కూడా ఇప్పించడం జరిగింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బి.కొత్తకోట ప్రభుత్వాసుపత్రి మెడికల్ ఆఫీసర్ కిరణ్‌కుమార్, మానసిక వైద్యనిపుణులు డాక్టర్ రాధిక, దంతవైద్యులు డాక్టర్ నసీమా, జనరల్ సర్జన్ నిహారిక, ప్రిన్సిపాల్ వేళాయుదన్, లయన్స్‌క్లబ్ రాజశేఖర్‌రెడ్డి, పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షురాలు మోహన్‌వల్లి, శైలజ,సుమతి పాల్గొన్నారు.

# ప్రైవేటు స్కూళ్లపై సవతి తల్లి ప్రేమ వద్దు

## – లెక్కల జోగిరామిరెడ్డి



కడప వైద్యవిభాగం, డిసెంబరు 24, ప్రభాతవార్త:

రాష్ట్రంలోని ప్రైవేటు పాఠశాలలపై సవతి తల్లి ప్రేమ చూపవద్దంటూ ఏపీ ప్రైవేటు పాఠశాలల జాయింట్ యాక్షన్ కమిటీ ఛైర్మన్ లెక్కల జోగిరామిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం కడప నగరంలోని శుభం ఫంక్షన్ హాలులో రాష్ట్ర స్థాయి ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య వ్యవస్థపై కొన్ని వేల కోట్లు ఖర్చు పెడుతున్నప్పటికీ విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు మాత్రం ప్రైవేటు పాఠశాలలపైనే మొగ్గ చూపుతున్నారని తెలిపారు. రాష్ట్రంలోని ప్రైవేటు పాఠశాలలకు ఒక్క రూపాయి కూడా ఆర్థిక సాయం అందించకోగా ప్రైవేటు యాజమాన్యాలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. కృష్ణా జిల్లా అధ్యక్షులు గొల్లపూడి మోహన్‌రావు, ప్రైవేటు విద్యా సంస్థల లీగల్ అడ్వైజర్ మతుకుమిల్లి విజయ్‌లు హాజరై మాట్లాడారు. ప్రైవేటు పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కావాలంటే రాష్ట్ర స్థాయిలో ఒక బలమైన అసోసియేషన్ ఉంటే తప్ప సమస్యలు పరిష్కారం కావన్నారు.సమావేశంలో రాష్ట్ర స్థాయి అసోసియేషన్ అస్పా డెమోక్రటిక్ అనే పేరును సభ్యుల ఆమోదం మేరకు ఖరారు చేసినట్లు తెలిపారు. అనంతరం విధానాలు తెలియజేసి సభ్యుల ఆమోదంతో పొందారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కృ ష్ణ, గౌరవ అధ్యక్షులు వివేకానందరెడ్డి,ట్రెజరర్ పీఎస్ రామాంజనేయరెడ్డి, రాష్ట్ర నలుమూలల నుంచి ప్రైవేటు పాఠశాలల,డిగ్రీ కళాశాల కరస్పాండెట్లు పాల్గొన్నారు.

# పేద మహిళ వివాహ ఖర్చుకు రూ.25వేలు ఆర్థిక సాయం



ఓబులవారిపల్లె, డిసెంబరు 24, ప్రభాతవార్త:

ఓబులవారిపల్లె మండలం గాజుల కొత్తపల్లి గ్రామానికి చెందిన పోలి చంద్రయ్య, శోభారాణి కుమార్తె చంద్రకళ అనే పేద మహిళ వివాహానికి ఆదివారం ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్ ద్వారా ఆయన తనయుడు ముక్కా సాయి వికాస్‌రెడ్డి రూ.25వేలు చెక్కును ఆర్థిక సహాయం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఆపదలో ఉన్న వారికి తన వంతు సాయం చేస్తున్న ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్‌ను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు జనార్ధన్, సుబ్బరాయుడు, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్‌మస్ వేడుకలకు చర్చిలు ముస్తాబు

## నేడు వేడుకగా జరగనున్న క్రిస్‌మస్



మదనపల్లె, డిసెంబర్ 24 ప్రభాతవార్త :

క్రిస్‌మస్ వేడుకలకు పట్టణంతో పాటు రూరల్ మండలాల్లోని చర్చిలు ముస్తాబయ్యాయి. సోమవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరిపేందుకు క్రైస్తవ సోదరులు సన్నాహాలు చేస్తున్నారు. ఆరోగ్యవరంలో ఒక్క రోజు ముందుగానే క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని జేసిఎం చర్చిలో క్రిస్మస్ పండగ సందర్భంగా అంగరంగవైభవంగా ప్రార్థనలు జరగనున్నాయి. వేలాది మంది క్రైస్తవ సోదరులు చర్చికి వచ్చి ప్రార్థనలు జరపనున్నారు. క్రిస్మస్ సందర్భంగా బిషప్ పలు వ్యాఖ్యాలను క్రైస్తవ సోదరులకు తెలియజేయనున్నారు. ఆదివారం బిషప్ విలేకర్లతో మాట్లాడుతూ ఏసుక్రీస్తు జన్మదినం సందర్భంగా ప్రతి ఏటా క్రిస్‌మస్ పండుగను వైభవంగా జరుపుకోవడం జరుగుతుందన్నారు. 403సంవత్సరాల క్రితం ఏసుక్రీస్తు మానవ లోకానికి ప్రవేశించడం జరిగిందన్నారు. విద్వేశాలు, మోసం, మానవాళికి ప్రమాధకర పరిస్థితి, మత విభేదాలు వంటి సమయంలో ఏసుక్రీస్తు శాంతి సందేశాన్ని ఇచ్చారన్నారు. కాగా జిల్లాలో ప్రధాన చర్చిగా ఉంటున్న చాంబర్లిన్ చర్చిని విద్యుత్ దీపాలంకరణలతో ముస్తాబు చేశారు. జిల్లాలోనే తొలి చర్చిగా చాంబర్లిన్ చర్చికి పేరుపొందింది. అమెరికా దేశం నుంచి డాక్టర్‌గా మదనపల్లెకు వచ్చిన జాక్‌బ్‌చాంబర్లిన్ చర్చిని స్థాపించారు. చర్చితో పాటు ఆయన అప్పట్లో వైద్యశాలను, విద్యావిధానం కోసం పాఠశాలను స్థాపించి పట్టణ వాసులకు ఎన్నో సేవా కార్యక్రమాలుచేపట్టారు. జిల్లాలోని క్రైస్తవులకు ఆయన పెద్ద గుర్తింపు పొందాడు. ఇక్కడితో పాటు ఆరోగ్యవరంలోనూ క్రిస్‌మస్ రోజున ప్రత్యేక ప్రార్థనలుచేసి క్రైస్తవ సోదరులకు భోజన సౌకర్యాలు ఏర్పాటు చేస్తారు. క్రైస్తవులు భక్తి శ్రద్దలతో జరుపుకునే క్రిస్‌మస్ పండుగకు ప్రత్యేకత ఉంది. పట్టణ, రూరల్ ప్రాంతాల్లోని వాడవాడల్లో క్రిస్మస్ వేడుకలు వైభవంగా జరగనున్నాయి. ప్రైవేటు పాఠశాలల్లోకూడా విద్యార్థులకు క్రిస్మస్ వేడుకల గురించి తెలియజేస్తున్నారు.

# ముస్తాబైన క్రైస్తవ దేవాలయాలు

రైల్వేకోడూరు రూరల్, డిసెంబరు 24 ప్రభాతవార్త

రైల్వేకోడూరు పట్టణంలోని ఎస్ఎఎల్‌సి చర్చి నందు క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని క్రైస్తవ దేవాలయాలను అత్యంత వైభవోపేతంగా విద్యుద్దీపాలతో ఘనంగా అలంకరించారు. సోమవారం, క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని పురాతనమైన ఎస్ఎఎల్‌సి విద్యుద్దీపాలంకరణతో అలంకరింపజేసి క్రీస్తు పుట్టుక, పశువుల పాకను ఏర్పాటు చేసి చిన్నారుల చేత క్రైస్తవ భక్తి పాటలతో ప్రార్ధనలను ఆదివారం సాయంత్రం నిర్వహించారు.

# వ్యాను-స్కూటరు ఢీ ... ఇరువురికి తీవ్ర గాయాలు

రామాపురం, డిసెంబరు 24, ప్రభాతవార్త

కర్నూలు-చిత్తూరు 40వ జాతీయ రహదారిలోని రామాపురం మండలం గువ్వల చెరువు బస్టాండు సమీపంలో ఆదివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో పందల వ్యాను స్కూటరును ఢీకొన్న ప్రమాదంలో ప్రసాద్, గణేష్ కు తీవ్ర గాయాలయ్యాయి. బంధువుల కథనం మేరకు రామాపురం మండలం గోపగుడిపల్లె గ్రామం గొల్లపల్లెకు చెందిన ప్రసాద్, గణేష్‌లు గువ్వల చెరువు నుంచి స్కూటరులో ఇంటికి వెళ్లేందుకు మలుపు తిరుగుతుండగా ప్రొద్దుటూరు వైపు నుంచి బెంగళూరు వెళ్తున్న పందుల వ్యాను స్కూటరును ఢీకొంది. ఈ ఘటనలో ప్రసాద్, గణేష్‌లకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108 వాహనంలో కడప రిమ్స్‌కు తరలించారు. ఈ మేరకు రామాపురం పోలీసులు కేసు నమోదు చేయాల్సి ఉంది.

# సర్వశిక్ష, అంగన్‌వాడీ సిబ్బంది సమస్యలను పరిష్కరించాలి

కడప ఎడ్యుకేషన్, డిసెంబరు 24, ప్రభాతవార్త

సమ్మెలో ఉన్న సర్వశిక్ష అంగన్‌వాడీ విభాగాల ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఏపీటీఎఫ్ అమరావతి రాష్ట్ర నాయకులు సీపీ ప్రసాద్ ప్రభుత్వాన్ని కోరారు. మారిన పరిస్థితులకు అనుగుణంగా వేతనాలు పెంచాలని కోరారు. పాఠశాల విద్యకు అనుసంధానమైన రెండు విభాగాలు ఒకే సారి సమ్మెలోకి వెళ్లడం సంక్షోభాన్ని సృష్టిస్తుందని తెలిపారు. కనీస వేతనాలు గొంతెమ్మ కోర్కెలు కాదన్నారు. సమ్మె తీవ్రతరం కాకముందే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.

